www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 11 మే 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఎస్‌కెబిఆర్‌లో టెన్నిస్ అకాడెమీ ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఎస్‌కెబిఆర్ కళాశాల ప్రాంగణంలో కోచ్ గోపీచంద్ ఆధ్వర్యంలో శనివారం టెన్నిస్ అకాడెమిని కళాశాల అధ్యక్షులు డిఎస్ఎన్ రాజు సభ్యులు సుబ్రహ్మణ్య రాజు ప్రారంభించారు. అమలాపురంలో టెన్నిస్ క్రీడను అందుబాటులోకి తెచ్చి పెద్దలు, పిల్లలు ఈ ఆటలో తర్ఫీదునిచ్చి టెన్నిస్ క్రీడ అందరికి అందుబాటులో తీసుకురావడానికి అమలాపురం కళాశాల ప్రాంగణం నందు రెండు టెన్నిస్ కోర్టులు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఆసక్తిగల పెద్దలు, పిల్లలు అందరూ ఆ శిక్షణా కార్యక్రమం నుండి పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టెన్నిస్ ఆటలో నిష్ణాతులై టెన్నిస్ క్రీడకు ప్రాచుర్యం కల్పించాలని కోచ్ గోపీచంద్ కోరారు.

ప్రారంభమైన టెన్నిస్ అకాడమీ

ఎండలు సుర సుర... మీటరు గిరగిరా

- ఉమ్మడి జిల్లాలో 4 మిలియన్ విద్యుత్ యూనిట్లు అదనపు వాడకం
- రోజుకు 21మిలియన యూనిట్లకుపైగా వినియోగం
- పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ఎండలు సుర్రు మంటున్నాయి. విద్యుత్ వినియోగం పెరిగింది. దీంతో విద్యుత్ మీటరు గిరగిరా తిరుగుతున్నాయి. పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా కేటాయింపులు లేకపోవడంతో పలు చోట్ల విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. మరికొన్ని చోట్ల అప్రకటిత విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. సరఫరాలో అంతరాయాలకు సాంకేతిక సమస్యలే కారణమని, ఆ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించి సరఫరా పునరుద్ధరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెప్తుకొస్తున్నారు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం 21మిలియన యూనిట్లకు పైగానే ఉంటోంది. అయితే కేటాయింపులు మాత్రం 20 మిలియన్ యూనిట్లే ఉంటోంది.

జిల్లా వ్యాప్తంగా పెరిగిన వినియోగం

ఉమ్మడి జిల్లాలో 19.16 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 16.23 లక్షల గృహ కనెక్షన్లు ఉన్నాయి. వీటితోపాటు, వాణిజ్యం, పరిశ్రమలు, వ్యవసాయిక కనెక్షన్లు, వీధిలైట్లు తదితర కనెక్షన్లు 3.07 లక్షలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం రోజువారీగా 20 మిలియన యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. ఫిబ్రవరి నెలలో 17 నుంచి 18 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. మార్చిలో 19 నుంచి 20 మిలియన్ యూనిట్ల మధ్య వినియోగం జరిగింది. తాజాగా ఏప్రిల్‌లో 20 మిలియన్ యూనిట్ల నుంచి 21 మిలియన్ యూనిట్లకు పెరిగింది. గడిచిన మూడు నెల్లో సరాసరి నాలుగు వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగినట్లు అధికారులు గణాంకాలు చెప్తున్నాయి. సాధారణంగా ఎండాకాలంలో విద్యుత్ కేటాయింపులు కొంత ఎక్కువగానే ఉండాలి. అయితే వేసవి కాలంలో సాగు విస్తీర్ణం తగ్గుతుందన్న నెపంతో కేటాయింపులు తగ్గించినట్లు ఆయా వర్గాల ద్వారా తెలుస్తోంది.

అప్రకటిత కోతలు షురూ

జిల్లాలో విద్యుత్ వినియోగం కంటే కేటాయింపులు తక్కువగా ఉండటంతో ఇటు గృహాలకు..అటు వ్యవసాయానికి సరఫరా అయ్యే విద్యుత్‌లో కోతలు పడుతున్నాయి. వ్యవసాయానికి రెండు విడతల్లో 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా.. సరాసరిన అర గంట నుంచి గంట సమయం వివిధ సాకుల పేరుతో కోత పెడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దీనికి తోడు కరెంటు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు పడిపోయారు. ఇక పట్టణాలు, పల్లెల్లో గృహాలకు సంబంధించి కూడా అనధికారికంగానే కోతలు అమలు అవుతున్నాయి. దీంతో వినియోగదారులు కరెంటు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. అప్రకటిత విద్యుత్ కోతలను నిలిపేయాలని వేడుకుంటున్నారు.

ఏదొక సమయంలో విద్యుత్ నిలిచిపోతుంది

రోజులో ఏదొక సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. గంట నుంచి గంటన్నర పాటు విద్యుత్ ఉండట్లేదని, దీంతో ఇంట్లో చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క వేడి, మరో పక్క ఉక్కపోతల నేపథ్యంలో విద్యుత్ కోతలతో కంటిపై కునుకు ఉండట్లేదు.

- యు.సూర్యావతి, రాజమహేంద్రవరం

అప్రకటిత విద్యుత్ కోతలు తగవు

ఎలాంటి ముందస్తు ప్రకటనలు లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నారు. ఫలితంగా నానా ఇబ్బందులు పడుతున్నాము. ముందుగానే ప్రకటిస్తే ఆ మేరకు సన్నద్ధం అయ్యే అవకాశం ఉంటుంది. మిక్సీలు, గ్రైండర్లు, వాషింగ్ మిషన్లు పనిచేయకపోవడంతో రోజువారీ పనులకు ఆటంకం కలుగుతుంది.

- ఎంఎస్‌వి.లక్ష్మీ, ఆదర్శనగర్, రాజమహేంద్రవరం

అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా

వేసవి నేపథ్యంలో జిల్లాలో విద్యుత్ వినియోగం పెరిగింది. గతేడాది వినియోగానికి అంచనా వేసుకుని ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. ఆ మేరకు అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంచాం. ఎక్కడైనా ఫీజులు పోయి ఇబ్బందులు తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు సిబ్బందిని షిఫ్టుల వారీగా 24 గంటలు అందుబాటులో ఉంచాము. అంతరాయలు లేకుండా విద్యుత్ సరఫరా అందజేస్తున్నాం.

- తిలక్ ఎస్ఇ విద్యుత్ శాఖ తూర్పుగోదావరి జిల్లా

అకాల వర్షాలతో రైతులకు ఇక్కట్లు

- ఎటువైపు చూసినా తడిసిన ధాన్యం
- అయినకాడికి అమ్ముకుంటున్న వైనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రతీ రోజు కురుస్తున్న వర్షాలకు రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. అల్పపీడన పభావంతో వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలకు పలు ప్రాంతాల్లో పంటచేలు నీట మునిగాయి. మరికొన్ని చేలు నేలకొరిగాయి. ఇక నాలుగు రోజుల నుంచి తడుస్తున్న ధాన్యాన్ని రైతులు ఎండబెట్టుకుంటున్నారు. దీంతో రోడ్ల పైన, కల్లాలపైన ఎటు చూసినా తడిసిన ధాన్యాన్ని రైతులు ఎండబెట్టు కొంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఇదే అదునగా మిల్లర్లు దళారులు కుమ్మక్కై బస్తా రూ.1500 కొనుగోలు చేస్తున్నారు. ఇక తప్పని పరిస్థితిలో రైతులు తాము పండించిన ధాన్యాన్ని అయిన కాడికి అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం అధికారులు ఎన్ని ప్రకటనలు చేసినప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర దక్కే పరిస్థితి లేదు.దళారులు మిల్లర్లు కలిసి కూలి జట్టుతో రైతులు వద్దకు వెళ్లి ధాన్యం తూకం వేసుకొని వాళ్ల వాహనంలో ధాన్యాన్ని మిల్లుకు తరలించి రైతుకు నేరుగా సొమ్ము చెల్లిస్తారు. దీంతో ధర తక్కువైనా రైతులు దళారులకే ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. ఇక రైతు భరోసా కేంద్రాల్లోనూ, సొసైటీ లోనూ అమ్మ తలిస్తే రైతు వెళ్లి సిబ్బందితో మాట్లాడి సంచులు తెచ్చుకుని తానే ధాన్యాన్ని సంచుల్లో నింపుకొని, వాహనాన్ని తెచ్చుకుని దానికి జిపిఎస్ చేయించి ఆపై మిల్లుకు తరలించాలి. ఈ తతంగం పూర్తయిన తర్వాత బ్యాంకుకు సొమ్ము కోసం పడిగాపులు పడాలి. దీంతో రైతులు ధర తక్కువైనా దళారులకే ధాన్యాన్ని విక్రయిస్తూ కేవలం రూ.1500 పొందుతున్నారు. ఇక తడిచిన, ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రకటించడమే తప్ప అది ఆచరణ సాధ్యం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ద్రాక్షారామంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకున్న రైతులు

అరటికి అపార నష్టం

ఆత్రేయపురం: మండలంలోని గ్రామాలలో శుక్రవారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులు భారీ వర్షానికి అరటి తోటలు నేలనుంటాయి దీంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఇటీవల కాలంలో అరటి ధర ఆశాజనకంగా ఉండడంతో కౌలు రైతులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే అకాల వర్షాలు, ఈదురుగాలులతో అరటి తోటలు నేలకొరిగాయి. మండలంలోని 17 గ్రామాల రైతులు సుమారు 6 ఎకరాల పైబడి అరటి పంట వేశారు. కొన్ని చెట్లు ఇన్నిక దశలో ఉండగా, కొన్ని చెట్లు గెలలు వేసి పక్వానికి వచ్చాయి. దీంతో రైతుల గడలను మార్కెట్కు తరలిస్తున్నారు శుక్రవారం ఉన్నటువంటి వచ్చిన గాలుల వల్ల అరటి తోటలు నేలకొరిగాయి . ఎంత మేరా రైతుకు నష్టం వాటిల్లందని అధికారులు అంచనా వేస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

ఆత్రేయపురంలో నేలకొరిగిన అరటి చెట్లు

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

మొగలికుదురు కెవిఎల్‌పి జడ్‌పి హైస్కూల్‌కు వాటర్ ట్యాంకు నిర్మాణం కోసం 2003-04 పదవ తరగతి విద్యార్థులు రూ.10వేలు విరాళాన్ని శనివారం పాఠశాల యజమాన్యానికి అందజేశారు ఈ ఏడాది జనవరి 16న జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఈ విరాళాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని యాజమాన్యానికిఅందజేశారు. పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.



విరాళం అందిస్తున్న మొగలికుదురు స్కూల్ పూర్వ విద్యార్థులు

సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి -ఆలమూరు

రైతులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉత్తమ సేవా అవార్డు గ్రహీత, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివారు ప్రాంతం, పెనికేరు, కలవచర్ల గ్రామాలకు చెందిన కోడు కాలువ పూడికతీత పనులను జెసిబి సాయంతో శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు సేవలు అందించకుండా చేసిన నిర్లక్ష్యం అధిగమించేందుకే కోడు కాలువ పూడికతీత పనులు ప్రారంభించా మన్నారు.

నేడు పలివెలలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలో పలివెల పెదపేటలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆదివారం జరుగనుంది. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావుతో కలిసి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలరాంజనేయస్వామి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాథూర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తెలిపారు. అంబేద్కర్ అభిమానులు, కూటమి నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అనంతరం వాడపాలెంలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించనున్నారు.

కార్టూ'నిజం'

విడాకులకూ ఓ బీమా!

క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అడ్వాంటా గోల్డెన్ సీడ్స్ సభ్యులు

బెండ సాగుపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో రైతులకు అడ్వాంటా గోల్డెన్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు బెండ సాగుపై అవగాహనా సదస్సు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా టెరెటరీ సేల్స్ మేనేజర్ కె.రాజుకుమార్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి.సత్య వరప్రసాద్ మాట్లాడుతూ రైతులకు హైబ్రిడ్ బెండ సాగులో ఎటువంటి విత్తనాలు వేయాలో, అధిక దిగుబడి, దీర్ఘ కాలిక ఫలదీకరణ, రోగ నిరోధికత, ఆకర్షనీయమైన రంగు, ఆకారాలు ఎలా సాధించాలో వివరించారు. భూ స్థితి దగ్గర నుంచి పంట చేతికి వచ్చేంతవరకు ఏ విధంగా సాగు చేయాలో తగిన సలహాలు, సూచనలతో వివరించారు. అలాగే కాసా హైబ్రిడ్ బెండీ ఏడివి 842 రకం విత్తనాలు గురించి రైతులకి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

సాధారణ యాత్రికుల దర్శనాలకే ప్రాధాన్యత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వేసవి సెలవు దినాలు కావడంతో వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే సాధారణ యాత్రికుల దర్శనాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రదరరావు అన్నారు. శనివారం వేకువ జాము నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారిని సుమారు లక్ష యాత్రికులపైనే దర్శించుకున్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి సౌకర్యాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. వేసవి భానుడి తాపం ఎక్కువగా ఉండటంతో యాత్రికులు క్యూ లైన్ లో ఇబ్బందులు తలెత్తకుండా కూలర్లను ఏర్పాటు చేశారు.

ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- ద్రాక్షారామంలో రూ.11.5 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కుకు మంత్రి సుభాష్ శంకుస్థాపన
- పాల్గొన్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కషిలో భాగంగా ఇప్పటివరకు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి తీసుకువచ్చామనిరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని ద్రాక్షారామంలో రూ 11.5 కోట్లతో నిర్మించే ఇండస్ట్రియల్ పార్కుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి అహర్నిశలు కషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా రాష్ట్రంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదల్చిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 39 ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ద్రాక్షారామలో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.11.5 కోట్ల అంచనా వ్యయంతో 26000 చదరపు అడుగుల నిర్మిత స్థలంలో కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నామన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో వివిధ రకాల పారిశ్రామిక యూనిట్ల స్థాపన కోసం మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కాంప్లెక్స్‌లలో ప్రధానంగా సూక్ష్మ, చిన్న పరిశ్రమల వ్యవస్థాపకులకు ప్లగ్అండ్‌ప్లే విధానంలో స్థలం కేటాయిస్తామన్నారు. ప్రధానంగా చిన్నస్థాయిలో తయారీ, సేవా యూనిట్లు వాణిజ్య సంస్థలు గిడ్డంగులు అసెంబ్లింగ్ యూనిట్లను ఈ కాంప్లెక్స్‌లలో ఏర్పరచుకోవచ్చన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నూతన వ్యాపార ఆలోచనలతో ప్రభుత్వాన్ని సంప్రదిస్తే వారికి బ్యాంకుల నుంచి లోన్లు, ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరు చేయించడంతోపాటు ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో యూనిట్లు నెలకొల్పడానికి అన్ని మౌలిక వసతులు కల్పించిన గదులను కేటాయించడం జరుగుతుందన్నారు. యువత ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏటా రాష్ట్రంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 200 మంది మహిళలకు రామచంద్రపురం పట్టణంలో మార్కెట్ యార్డ్ ప్రాంతంలో షాపులు కేటాయించి ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వి ఎస్ఎం కాలేజీ సమీపంలో సిఎస్ఆర్ నిధులతో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. హసనాబాద్ నుంచి నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏరియాకు రోడ్డు విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం ద్వారా రాయితీలు అందించామన్నారు. తద్వారా 24 మందికి ఉపాధి కల్పించామని మంత్రి స్పష్టం చేశారు. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఎంతగానో కృషి చేశారన్నారు. రెండు వారాలలో టెండర్లు పిలిచి కాంప్లెక్స్ నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. 8 నెలల లోపు సంబంధిత ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ 1300 చదరపు అడుగుల విస్తీర్ణం గల 20 యూనిట్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీకుంటున్నామన్నారు. యువత పారిశ్రామిక యూనిట్లను నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ఔత్సాహిక యువకులు మంచి వ్యాపార ఆలోచనలతో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వపరంగా ఔత్సాయిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడం తోపాటు సబ్సిడీలు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి.అఖిల, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ రమణారెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ ప్రసాద్, ఎంపిపి అంబటి భవాని, ఎంపిడిఒ పద్మజ్యోతి, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్‌కుమార్

ఘనంగా పివి.రావు జయంతి

అమలాపురంలో పివి.రావు చిత్రపటం వద్ద దళిత నాయకుల నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

మాల మహానాడు వ్యవస్థాపన అధ్యక్షులు పివి.రావు 73వ జయంతిని శనివారం జిల్లాలోని దళితనాయకులు ఘనంగా నిర్వహించారు.

అమలాపురం: జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక గడియార స్థంభం సెంటర్ లో పివి.రావు 73 జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా మే 12 న జరగబోయే మాలల మహా రణభేరి విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మల్లేశ్వరరావు, పెయ్యల పరశు రాముడు, భీమారావు, పెనుమాల చిట్టిబాబు, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివాసరావు, మట్టా వెంకట రావు, సత్యనారాయణ, సాపే బాల రవి, బళ్ళ సత్యనారాయణ, కాశి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. **అల్లవరం:** బోడసకుర్రు గ్రామంలో కంసాలమామిడి వద్ద మాల మహానాడు వ్యవస్థాపన అధ్యక్షులు పివి.రావు జయంతిని అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పివి. రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మే 12న కాకినాడలో నిర్వహించనున్న మాలల మహారణభేరి కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మోసుగంటి దుర్గారావు, సాపే ధర్మరాజు, రొక్కాల నాగేశ్వరావు, బొంతు శ్రీను, అంబటి లక్ష్మణరావు, ముత్తాబత్తుల శ్రీమాన్ రాజు, నాగబత్తుల రామకృష్ణ, సాపే ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం**: అనాతవరం గ్రామంలో జల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన పివి.రావు జయంతి నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి, పివి.రావు చిత్రపటానికి పెయ్యిల పరశురాముడు, స్థానిక సర్పంచ్ మిమ్మితి చిరంజివి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నక్కా సర్వేశ్వర రావు, ఎంఎకె.బీమారావు, నాతి శ్రీనివాస్, రొక్కల నాగేశ్వర రావు, పెట్టా ఈశ్వర్ దత్తు, మెండి డేవిడ్ అంబేద్కర్, వాకపల్లి హరీష్, రేవు ప్రసాద్, యలమంచిలి బాలరాజు, పి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.**ఐ.పోలవరం:** పాతయింజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఎదుర్లంక వారధి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి.రావు జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం మాలలంత 12న చలో కాకినాడ నిర్వహించే మాలల రణభేరికి మాలలంతా తరలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంతో మండల మాల మహానాడు అధ్యక్షులు రేవు శీను, మట్టా గగన వీరుడు, దుక్కిపాటి సత్యనారాయణ, వడ్డి గౌతమ్, మోకా రవి, ములపర్తి శ్రీను బాబు, ఉండ్రు శివరాజు, గుత్తాల ప్రసాద్, ఉండ్రు లోవరాజు, పండు విజయకుమార్, పండు చంద్రావు, రేవు రెడ్డి బాబు, పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం**: విద్య ద్వారానే అభివద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆశయం నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. చల్లపల్లి అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్, మాల మహా నాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి.రావు జయంతిని నిర్వహించారు. అంబేద్కర్, పివి.రావుల విగ్రహాలకు ఎంఎల్ఎ ఆనందరావు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్లపల్లి పంచాయతీ పరిధిలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 60 మంది, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన 30 మంది విద్యార్థులకు అంబేద్కర్ సంక్షేమ సంఘం అందించిన మెమెంటో, ప్రశంసా పత్రాలను ఎంఎల్ఏ ఆనందరావు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం కార్యదర్శి కాట్రు ఆనందరావు, అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పరమట వెంకటేశ్వరరావు, నాయకులు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, పోలిశెట్టి శివాజీ,గొలకోటి చిన్న,దంగేటి రవీంద్రనాథ్, కొల్లు ప్రసాదరావు మాస్టారు,బూసి బుజ్జి దొర,కుసుమే వెంకన్న, చిక్కం సూర్య మోహన్, పాము సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో పివి.రావు జయంతిలో పాల్గొన్న దళిత నాయకులు

చల్లపల్లిలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఎల్ఎ

అల్లవరం మండలం బోడసకుర్రులో పివి.రావు జయంతి

ఐ.పోలవరం మండలం ఎదుర్లంక వారధి వద్ద పివి.రావు జయంతి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జాతీయ రహదారి 216 పై శనివారం టాటా ఏస్‌వాహనం ఢీ కొన్న ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగర పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి 216 పై కొండాలమ్మ చింత ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యానాం నుంచి అమలాపురం వైపు పల్సర్ బైక్ పై వెళ్తున్న సవరపు నాగరాజు(28)ను ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగరాజు అక్కడకక్కడే మృతిచెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి బైక్, సెల్ ఫోన్ ఆధారంగా వివరాలు సేకరించి మతుడు అల్లవరం మండలం కోడూరు పాడు కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతునికి భార్య రేణుక, కుమారుడు, కుమార్తె ఉన్నారని, మృతుడు ధాన్యం పట్టుబడులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటాడని సమాచారం. మృతదేహాన్ని శవ పంచానామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు.

రత్నగిరిపై తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం దేవస్థానం సత్యదేవుని దర్శనార్థం రత్నగిరి కొండపైకి కారులో వెళుతున్న యాత్రికులకు తృటిలో ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రం దంపతులు ఇద్దరు పిల్లలతో కారులో కొండపైకి వెళుతుండగా కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. దీంతో కారులో ఉన్న వారు ఊపిరి పీల్చుకున్నారు. కారు ఇంజన్ హీటెక్కడతో మంటలు రేగినట్టు తెలుస్తోంది.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతలు తొలగించడానికి న్యాయస్థానాలు కృషి చేస్తున్నందున చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చట్టాలు సమాన హక్కులు, అవకాశాలు కల్పించినా అసమానతలు తప్పడం లేదన్నారు. మానవ విలువలు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998, 99వ సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజం ˘య్యారు పదో తరగతిలో విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులు కామరాజు, నాగేశ్వరరావు, వీరభద్రరావు, పిఎన్‌వి.సత్యనారాయణ, సూర్రెడ్డి, శ్రీలక్ష్మి, రాంబాబు, ఉమామహేశ్వరరావును పూర్వ విద్యార్థులు సత్కరించి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు 26 ఏళ్ల తర్వాత పదో తరగతి వరకు చదువుకున్న పాఠశాలలో మళ్లీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉదని తెలిపారు. ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఒకే వేదిక పైకి రావడంతో వయసును మరిచి చిన్ననాటి ఆటపాటలను గుర్తు చేసుకుంటూ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జోకా ప్రసాద్, అడపా కన్న కుమార్, సానా లక్ష్మణరావు, భుజంగరావు, అన్నపూర్ణ, సునీత పాల్గొన్నారు.

4వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుంకర నాగేశ్వరరావు, కెవి.రమణ, బి.భద్రరావు, .జి.సతీష్, జి.నాగేశ్వరరావు, వి.భాస్కర్, ఎస్.సత్తి ం ాజు, డి.రాజు, పి.శ్రీను పాల్గొన్నారు.

ఆదిత్యలో ఎన్‌సిసి శిక్షణా శిబిరం ముగింపు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో 3వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ హెచ్‌ఎస్.మాణిక్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి ఒకటో కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కల్నల్ హెచ్‌ఎస్.మాణిక్ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక సేవ, శారీరక దఢత్వాన్ని పెంపొందించుకోవడానికి ఎన్‌సిసి క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిబిరంలో కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 550 మంది ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఆయుధ విడిభాగాలను జోడించడం, విడదీయడం, ఫైరింగ్ వంటివాటిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. దీంతోపాటు రహదారి భద్రత, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ హెచ్క్యూ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, గ్రూప్ కమాండర్, క్యాంపు కమాండెంట్ కల్నల్ హెచ్‌ఎస్.మాణిక్, ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. క్యాంపులో ప్రతిభ కనబరచిన క్యాడెట్స్‌కు బహుమతులు అందజేశారు.

అన్నదాతల ఆశలు ఆవిరి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అకాల వర్షాల ప్రభావంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళ్లాల్లో దాన్యం తడిసిపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. ఈ రబీ సీజన్‌కు ప్రకృతి వైపరీత్యాలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలు గుదిబండలా మారాయి. ఉమ్మడి జిల్లాలో 4.5 లక్షల ఎకరాల్లో రబీ సాగు జరిగిన విషయం విధితమే. అక్షరాలా 16.06 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రాగా ప్రభుత్వం కంటితుడుపుగా 7.50లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం తీసుకుంది. మరో వైపు కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడే వరిపైర్లు నేలవాలటంతో పాటు, ధాన్యం రాశులు, అరటి, కూరగాయలు తదితర ఉద్యాన పంటలకు సైతం నష్టం వాటిల్లింది. అయితే పభుత్వం సకాలంలో స్పదించి నిబంధనలను సడలిస్తే రైతులు వర్షాలకు ముందే ఒబ్బిడి చేసుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. తేమ శాతం పేరుతో తాత్సార్యం చేయటంతో రైతులు ఆరబెట్టేందుకు అవస్థలు తప్పలేదు. మరో వైపు తేమ సాకుతో వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలులో చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతన్నలు కోరుతున్నారు.

సమర శంఖారావం పూరిస్తున్న కార్మిక సంఘాలు

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు నేపథ్యంలో కార్మిక లోకం కదం తొక్కుతోంది. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే కార్మికులు సైతం ఇప్పటికే సమ్మె నోటీసులను యాజమాన్యాలకు అందజేస్తున్నారు. ఈ నెల 20న సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా మేడే పురస్కరించుకుని ర్యాలీలలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమన నిరసనను వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తితో గత రెండు వారాలుగా విస్తృతంగా గేట్ మీటింగ్‌లు, సన్నాహక సమావేశాలు నిర్వహించి సమ్మె ఆవశ్యకతను వివరిస్తున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు ప్రోత్సాహకాల పేరుతో పెద్దఎత్తున రాయితీలు కల్పించిన విషయం విధితమే. అదే విధంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టడంతో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కరువవుతోంది. పోరాడి సాధించుకున్న లేబర్ కోడ్లు రద్దు చేసి యాజమాన్యాలకు అనుకూల విధానాలను అమలు చేసేందుకు యత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు ఐక్యమత్యంగా తమ నిసరన తెలియజేసేందుకు సంసిద్ధమవుతున్నాయి.

ఉపాధి కూలీలకు వేతన వెతలు

ఉపాధి కూలీలు వేతన వెతలతో ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు నిలిచిపోవటమే ఈ దుస్థితి కారణం. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్న విషయం విధితమే. సంస్కరణల పేరుతో అనేక మార్పులు తీసుకొచ్చింది. రెండేళ్ల క్రితం నూతన సాఫ్ట్‌వేర్ అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ అంటూ సాకు చెప్పింది. దీనికి తోడుగా రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఫీల్డ్ అసిస్టెంట్లను వేధింపులకు గురి చేస్తూ అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు ఉపాధి చట్టానికి తూట్లు పొడిచి నెలల తరబడి కూలీలకు బకాయిలు పెట్టడం పరిపాటిగా మారింది. తక్షణమే ఉపాధి బకాయిలు చెల్లించాలని ఉపాధి కూలీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వేట సాగక పూట గడవక

వేట నిషేదం నేపథ్యంలో మత్స్యకారుల పరిస్థితి దయనీయంగా మారింది. ఏప్రిల్ 14 నుంచి వేట నిషేదం అమలులోకి వచ్చిన విషయం విధితమే. జూన్ 15 వరకూ వేట నిషేదం అమలు తప్పనిసరి. మత్స్యకారులకు గతంలో బియ్యం, కూరగాయలతో పాటు, పప్పు దినుసులు, అపరాలతో పాటు ఆర్థిక సహాయం అందజేసేవారు. గత కొన్నేళ్లుగా కేవలం ఆర్థిక సాయానికే పరిమితం చేసిన విషయం విధితమే. అయితే నెల రోజులు గడిచినా ఇప్పటికీ ప్రభుత్వ సాయం అందలేదు. దీంతో మత్స్యకారుల కుటుంబాల పరస్థితిదయనీయంగా మారింది. జిల్లాలో 3.55 లక్షల మంది మత్స్యకారులు ఉన్నారని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఈరంగానికి అనుబంధంగా మరో 50 వేల మంది ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఉపాధి లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం నిబంధనల పేరుతో మత్సకార భరోసా అందించటం విమర్శలకు దారి తీస్తోంది. అర్హులైన వారందరినీ ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

జవాన్ మృతికి సంతాపంగా శాంతి ర్యాలీ

ధవళేశ్వరంలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు , యువకులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పాకిస్తాన్ దాడుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళినాయక్ మృతికి సంతాపంగా రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకులు తలారి మూర్తి ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా గుడి నుంచి ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ సెంటర్ వరకూ ఈ శాంతి ర్యాలీ సాగింది. యువకులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 'జోహార్ మురళి నాయక్', 'జై జవాన్' అంటూ యువకులు నినదించారు. బ్యారేజ్ సెంటర్‌లో నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాడి శివ, గండిబోయిన రాజేష్, వాసంశెట్టి శ్రీను, కె.బాలాజీ, కె.దుర్గశంకర్, పి.రాము, ఎం.చిన్ని, పవన్, గుల్ల క్రాంతికుమార్, కప్పల కిరణ్, పి.శ్రీచంద్ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** ఆపరేషన్ సిందూర్‌లో ఎపి రాష్ట్రానికి చెందిన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన అగ్ని వీర్ మురళీనాయక్‌కు వీరమరణం పొందాడు. అతని మృతికి శనివారం పలువురు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో మురళి నాయక్ మతి చెందడం బాధాకరమన్నారు. ఏపీ ఎన్ జి జి సంఘం మండపేట అధ్యక్షులు జిత్తుగ మల్లికార్జునుడు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వీర మరణం పొందిన సైనికుడికి ఘన నివాళులర్పించి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో భారత సైనిక దళాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, మేకా అచ్యుతరామయ్య, కొప్పిశెట్టి వాసు,దొమ్మేటి వీర్రాజు, చింతా పెద్దకాపు, జిత్తుగ శ్యాం ప్రసాద్, కట్టా మురళి, నేతల అన్నవరం. మల్లెపూడి శివకుమార్, పితాని రామచంద్రరావు, అధిక సంఖ్యలో యూత్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎస్తేర్ రాణి తదితరులు

సార్వత్రిక సమ్మె జయపద్రానికి పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్ర, రాష్ట్రాలు అవలంబిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎస్తేర్ రాణి పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానికఅంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్ల సమావేశం జి.బేబీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్తేర్ రాణి మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుభాషిణి, జి దుర్గా ప్రసాద్, లతో పాటు ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

బాలబాలాజీ స్వామి ఆదాయం రూ.4.06 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానమునకు శనివారం వివిధ విభాగాల ద్వారా4,06,417రూ లు ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు 21,217రూ లు ఆదాయం రాగా, నిత్యాన్నదాన ట్రస్ట్ కు 1,01,381రూ లు ఆదాయం వచ్చిందన్నారు 5,500 మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకోగా 3,200 మంది భక్తులు అన్న ప్రసాదము స్వీకరించారన్నారు.

అన్నదాన పథకానికి రూ.1.11లక్షల విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వాళ్ళ ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకు శనివారం శేరిలింగంపల్లి చెందిన బల్లా వీరభద్రం, సరిత దంపతులు రూ.1,11,116 విరాళంగా ఆన్‌లైన్ ద్వారా పంపించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు అలాగే జగన్మోహిని కేశవ, గోపాలస్వామి వార్లను వరహాలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం సింహాచలం డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి స్వామివారిని దర్శించుకున్నారు.

విద్యార్థులకు సర్టిఫికేట్ లు అందచేస్తున్న డిఇఒ సలీం బాషా

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత నెల 24వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం భాషా ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు నాగ కుమార్, శ్రీనివాసరాజు, కోర్సు డైరెక్టర్ కృష్ణారెడ్డి, కో ఆర్డినేటర్ ఎ.వేంకటేశ్వరరావు, ఆలమూరు మండల విద్యాశాఖాధికారి బి.అప్పాజీ, ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి, ఎం. జానకీ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్వరూప్, నాయకులు

అందరివాడు అంబేద్కర్

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జాతి నాయకుడు కాదని జాతీయ నాయకుడని ఆయన అందరివాడని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు.ఎన్. కొత్తపల్లి కొంకివారి పేటలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి విశ్వరూప్, ఆయన తనయుడు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు బుజ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్వరూప్, డాక్టర్ శ్రీకాంత్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలని కోరారు..ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొంకి కష్ణమూర్తి వనకుమారి ల జ్ఞాపకార్థం ఆయన సోదరుడు కొంకి సత్యానందం ఈశ్వరమ్మ దంపతులు అందజేసిన చీరలను విశ్వరూప్, డాక్టర్ శ్రీకాంత్‌లు పేద మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొంకి చిట్టి కుమారి, నల్లా బాబండి, ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకట బాబ్జి, నాయకులు నడింపల్లి వాసు రాజు, మోటూరి సత్యంకాపు, కుచ్చర్లపాటి పెద్దిరాజు, అంగాని సాంబశివరావు, కొంకి భగవాన్ దాస్,లంకే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో కాటన్ బ్యారేజీ

వెలగని విద్యుత్ దీపాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

బ్యారేజీపై చీకట్లోనే వెళుతున్న వాహనాలు

మండలంలోని బొబ్బర్లంక కాటన్ బ్యారేజీపై విద్యుత్ దీపాలు వెలగక రాత్రి వేళలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యారేజీ పొడవునా ఉన్న విద్యుత్ దీపాలు అసంపూర్తిగా వెలుగు తున్నాయి. బ్యారేజీ పొడవునా వెలుగులతో ఆహ్లాదంగా కనపడే కాటన్ బ్యారేజీ కారు చీకటి కమ్ము కావడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాటన్ బ్యారేజీ పొడవునా రాత్రి సమయంలో అహ్లాదంగా ఉంటుంది. ఉభయగోదావరి జిల్లాలను కలిపే ఈ బ్యారేజీ అందాలను చూసేందుకు పకతి ప్రేమికులు వస్తూ ఉంటారు. దీనిపై బ్యారేజ్ నిర్వహణ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు పట్టించుకున్న దాఖలాలు లేవని వారు పేర్కొంటున్నారు.

సిబ్బంది కొరత వెంటాడుతుంది

బ్యారేజీ నిర్వహణకు నలుగురు ఎలక్ట్రికల్స్ సిబ్బంది ఉండేవారు ముగ్గురు ఉద్యోగ విరమణ చేయడంతో ఒక్కరే ఎలక్ట్రిషన్ ఉన్నారని కాటన్ బ్యారేజీ నిర్వహణాధికారి అన్నారు. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ దీపాలను పునరుద్ధరిస్తామన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - రావులపాలెం

బాధితునికి చికిత్స నిమిత్తం కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ శనివారం ఆర్థిక సాయం అందజేసింది. రావులపాలెం గ్రామానికి చెందిన ఆకుల లోవరాజు (జర్నలిస్టు) ఇటీవల జరిగిన మోటార్‌సైకిల్ తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన అమలాపురం కిమ్స్ ఆసుఎ చికిత్స పొందుతున్నాడు అయితే లోవరాజుకు ఆర్థిక సాయం చేసేందు శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ స్పందించింది. సంస్థ సభ్యులు రూ.12500 చెక్కును లోవరాజు పెదనాన్న, పెద్దమ్మ గండు నాగేశ్వరరావు, వెంకటలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ సభ్యులకు లోవరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గొలుగూరి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, పడాల సోమిరెడ్డి, వెలగల సత్యనారాయణరెడ్డి,బొక్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న కాశీఅన్నపూర్ణ సేవా సంస్థ

కమిటీల నియామకంలో బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి - మండపేట

కమిటీలను నియామకంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం మండపేట టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటీ, పట్టణ అనుబంధ కమిటీల నియామకంపై పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలిత దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం పట్టణ కమిటీ, అనుబంధ కమిటీల నియామకం పై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలని పార్టీ నాయకులను ఎంఎల్ఎ వేగుళ్ళ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, ఆయా వార్డు టిడిపి కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపేట పట్టణ టిడిపి అధ్యక్షులుగా రాంబాబు

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు శనివారం మండపేట పట్టణ టిడిపి అధ్యక్షునిగా రాంబాబును మూడో సారి ఎంపిక చేశారు. రాంబాబు మాట్లాడుతూ మూడోసారి తనకు అవకాశం ఇవ్వడం పట్ల ఎంఎల్ఎ వేగుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని తెలిపారు. ఉంగరాల రాంబాబును మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టిడిపి యువనేత కుమార్ బాబు, మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి లు అభినందించారు.

ఆకులమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక సంత మార్కెట్లో కొలువై ఉన్న గ్రామదేవత ఆకులమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం రాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గొలుగూరి మునిరెడ్డి తెలిపారు. సమావేశంలో ఆలయ అర్చకులు మాగాపు బ్రహ్మేశ్వర శర్మ మాట్లాడుతూ ఆదివారం రాత్రి జరిగే ఆకులమ్మ తల్లి జాతర సందర్భంగా సాయంత్రం అమ్మవారికి చిన్నారులచే కాగడాలు వేస్తారన్నారు. సోమవారం ఉదయం అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరి వెంకటరెడ్డి, మండా కృష్ణారెడ్డి, వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణను నిరసిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి-పిఠాపురం

ఎపి మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి.రావు 73వ జయంతి సందర్భంగా స్థానిక సూర్యారాయ విద్యా నంద గ్రంథా లయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా వెంకట్రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి సుప్రీంకోర్టులో విజయం సాధించిన పివి రావు మహా నాయకుడన్నారు. రాజ్యాంగ రక్షకుడుగా అసలైన అంబేద్కర్ వాదిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఎస్‌సి వర్గీకరణ చేసుకోవచ్చని, క్రిమిలేయర్ వర్తింపజేసేందుకు సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అధికారాన్ని కల్పిస్తూ ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. ఇది రిజర్వేషన్లను తొలగించే కుట్రలో భాగమే అన్నారు. ఎస్‌సి వర్గీకరణకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలనూ రాబోయే ఎన్నికలలో ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దడాల సత్తిబాబు, కండెల్లి వీరబాబు, మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ యడ్ల లక్ష్మీపతి, ముంజవరపు కృపానందం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లికి వందనం

రాజోలు మండలంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లికి వందనం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లికివందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చిన్నారులు, చిన్నారుల తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: రాజోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సోంపల్లి మెయిన్, బి.సావరం, పొన్నమండ, రాజోలు , సుందరమ్మ చెరువుగట్టు, రాజోలు పల్లి పాలెం అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్తమాల్లో సూపర్ వైజర్లు క్రాంతి కుమారి అంగన్‌వాడీ కార్యకర్తలు కె.దుర్గాభవాని, బి.సబిత, పి.సుశీల, సావిత్రి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మండల పరిధి పొడగట్లపల్లి లక్ష్మీపాలెం లో అంగన్‌వాడీ సూపర్ వైజర్ నాగసత్యవేణి పర్యవేక్షణలో కార్యకర్త శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మదర్స్ డే ను ఒకరోజు ముందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మినీ అంగన్‌వాడీ కార్యకర్త సంకు శ్రీలక్ష్మి,తల్లులు, ప్రీస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. **ఆలమూరు:** స్థానిక యానాదులపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లికి వందనం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. మదర్స్ డేను పురస్కరించుకుని ఒక రోజు ముందుగా మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఈకార్యక్రమాన్ని సిడిపిఒ అధికారి ఎ.గజలక్ష్మి ప్రారంభించారు. అంగన్‌వాడీ చిన్నారులందరూ తమ తల్లులకు కాళ్ల కడిగి పాదపూజ చేసి అశీర్వచనాలు అందుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సిహెచ్.సరోజారాణి, జి.లక్ష్మీకుమారి, జి.సూర్యకుమారి, వి.ఆనందకుమారి, ఎం.రామలక్ష్మి, డి.మణి, బి.వరలక్ష్మి, డి.శ్యామల తదితరులు ఈసందర్భంగా మదర్స్ డే ఆవశ్యకతను వివరించారు.. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లోనున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ శాఖ ఆదేశాల మేరకు తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు.

సీనియర్ హెల్పర్ రత్నంకు ఘన సత్కారం

మదర్స్‌డేను పురస్కరించుకుని ఆలమూరు శివారు యానాదుల పేటలోనున్న 168 అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సీనియర్ హెల్పర్ గంధం రత్నంకు ఘన సత్కారం జరిగింది. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు 35 యేళ్ల నుంచి సుదీర్ఘంగా సేవలను అందిస్తున్న ఆమెను గ్రామస్తుల సమక్షంలో గ్రామ అంగన్‌వాడీ కార్యకర్తలందరూ ఘనంగా సత్కరించారు. సూపర్‌వైజర్లు టిఎన్‌వి.నాగలక్ష్మి, బి,వరలక్ష్మి, వై.అరుంధతి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SATYAVARAPU RATNAMALA, W/o. Sambasivarao, D.No. 6-8-1, Nidamarthi vari Street, Rajahmundry (Urban), E.G. District, A.P., PIN: 533101, I have changed my name from **MAJETY RATNAMALA KRISHNA RAO** (Old Name) to **SATYAVARAPU RATNAMALA** (New Name). Henceforth Iam being called **SATYAVARAPU RATNAMALA,** W/o. Sambasivarao, for all purpose.

పాస్‌పోర్టు పడిపోయినది

తలారి ఆనందరావు, S/o. చిట్టోడు, డో.నెం. 1-180, అంబేద్కర్ నగర్, తిమ్మాపురం గ్రామం, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533005 అను పేరిట గల పాస్‌పోర్టు నెం. **S3916809,** తేది.07-9-2018 కలది మా ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తమై ది.వి. 01-5-2024 సం॥ తేదీన తిమ్మాపురం సెంటర్‌లో గల జిరాక్స్ షాప్‌నకు బైక్‌పై వెళ్ళుచుండగా దారిలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు గల బ్యాగ్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈక్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

తలారి ఆనందరావు
సెల్: 9848351484